# విద్య-భావజాలం

**డా॥ కె. బాలగోపాల్**

విద్యావ్యవస్థ ద్వారా మనం ఏ రకమైన భవిష్యత్తును కాంక్షిస్తామనే దానిననుసరించి గత చరిత్రను అర్థం చేసుకోవడం ఉంటుంది. ఉదాహరణకు దళిత ఉద్యమం ద్వారా భవిష్యత్తులో బ్రాహ్మణీయుల భావజాలం నుండి, అణచివేత నుండి విముక్తి కోరుకుంటే గత చరిత్రను బ్రాహ్మణీయుల ఆధిపత్యంలో నలిగిపోయిన చరిత్రగా అర్థం చేసుకుంటాం. అట్లే శ్రమదోపిడీలేని సమాజాన్ని కావాలనుకునే కమ్యూనిస్టులు గత చరిత్రను కొంతమంది సంపన్నులు సమాజంలోని మెజారిటీ శ్రమను దోచుకున్న చరిత్రగా అర్థం చేసుకొంటారు. ఇక సంఘపరివార్ దృష్టిలో శక్తివంతమైన హైందవ జాతిని రూపొందించడానికి కావలసిన వ్యవస్థ తయారు చేసుకోవడానికి కొత్త పాలనా వ్యవస్థ, రాజకీయ, విద్యావ్యవస్థలు కావాలి. శక్తివంతమైన హైందవజాతి గతంలో ఉండింది. అది విదేశీయుల్ని తరిమికొట్టింది. భారతజాతిలోనే కొందరు పరాయి వాళ్ళతో లాలూచీ పడడం వలన ముస్లింల, క్రైస్తవుల పరిపాలనలు వచ్చాయి. ఈ పాలన వలన హైందవజాతి శక్తిని కోల్పోయింది. ఇక పాఠ్యపుస్తకాల్లో యోగ్యతను బట్టి, అర్హతనుబట్టి వర్ణవ్యవస్థ ఉండేదని రాస్తున్నారు. ముస్లింలు వచ్చిన తర్వాత అది దిగజారిందని అంటారు. హిందువులు ఎట్లా దిగజారుతారో చెప్పరు. అర్థం కాదు. ఇది ఏ రకమైన ఆధారాలు, తర్కంలేని వివేచన. 1200 ఏళ్ళ క్రితం శక్తికోల్పోయిన హైందవజాతిని పునర్నిర్మించి ప్రపంచంలో అగ్రరాజ్యంగా తయారు చేయాలి. ఈ లక్ష్యానికి తగిన విద్యావ్యవస్థ ఏర్పాటు చేసుకోలేదని, రాజ్యాంగం రాసుకోలేదని, రాజకీయ విలువలు ఏర్పాటు చేసుకోలేదని 50 ఏళ్ళ నుంచి విమర్శిస్తున్నారు. దేశంలోని ఇతర రాజకీయ పక్షాలు తమ అభిప్రాయాలను ఈ 50 ఏళ్ళలో మార్చుకున్నా వీరు మార్చుకోలేదు. ఎత్తుగడల రీత్యా ఈ అభిప్రాయాలను రకరకాల పద్ధతులలో వ్యక్తం చేయవచ్చు. ఆధునిక భారతదేశ చరిత్రలోని జాతీయోద్యమకాలాన్ని తీసికొంటే వీరి నైజం బైట పడుతుంది. ఈ కాలంలో బ్రిటిష్‌వారు వెళ్ళిపోవాలని, రాజకీయంగా భారతదేశం స్వతంత్రం కావాలనే రాజకీయ పోరాటాలు, కులవ్యవస్థ, వర్ణవ్యవస్థ అంతం కావాలనే పోరాటాలు, స్త్రీలు సమాన అవకాశాలు, సమాన ప్రతిపత్తి పొందే పోరాటాలు, జమీందారులు గుప్పిట్లో ఉన్న భూమి భూమిలేని వారికి పంచాలనే పోరాటాలు, ఆదివాసీల భూపోరాటాలు, కార్మికుల పోరాటాలు కన్పిస్తాయి. ఈ పోరాటాల్లో కాంగ్రెస్, కమ్యూనిస్టు, అంబేద్కర్, పెరియార్ అనుచరులు కన్పిస్తారు. ఎన్నడూ ఏ పోరాటాల్లో కన్పించని వారు సంఘపరివార్ వాళ్ళు. వీరు ఏ పేరుతో ఉన్నా పీడిత వర్గాల పోరాటాలకు వీరు వ్యతిరేకం. బ్రిటిష్ వ్యతిరేక జాతీయ రాజకీయ పోరాటాలకు వీరు వ్యతిరేకం. అనేక రాజకీయ ప్రవంతులు గత 50 ఏళ్ళుగా భారతదేశంలో జరిగే పోరాటాల్లో కన్పిస్తే, వీరు ఎక్కడా కన్పించరు. వీళ్ళ మూలం వేరుగా ఉంది. ఈ పోరాటాలకు వీరు వ్యతిరేకం. కాంగ్రెస్, కమ్యూనిస్టు, అంబేద్కర్‌వాదులు, పెరియర్ అనుచరుల మూలాలు జాతీయోద్యమంలో కన్పిస్తాయి. వారి మధ్య అనేక తేడాలున్నా కొన్ని సామాన్య లక్షణాలున్నాయి. గతంలో ఈ దేశంలో మూర్ఖమైన రాచరిక పాలన ఉండి, పౌరోహిత్య మౌఢ్యం దేశాన్నేలింది. కరడుగట్టిన మధ్యయుగాల సమాజంగా మార్చింది. అన్యాయాలు, శ్రమదోపిడీ సమాజంలో వెల్లివిరిసాయి. అయితే భవిష్యత్తులో ఆధునికమైన, ప్రజాస్వామికమైన సమాజాన్ని నిర్మించుకునే కామన్ ఆలోచన అన్ని రాజకీయ ప్రవంతుల్లో కన్పిస్తుంది. ఆధునికతకు, ప్రజాస్వామ్యానికి ఇచ్చిన నిర్వచనాల్లో తేడాలున్నా, భవిష్యత్ భావనలో తేడాలున్నా కాంగ్రెస్, కమ్యూనిస్టు, అంబేద్కర్, పెరియార్, లోహియా వాదులెవరైనా స్థూలంగా అందరూ కాంక్షించేది ఆధునిక, ప్రజాస్వామ్య సమాజం. వీరిలో గతంలో ఉన్న కుల అణచివేత, రాచరిక నియంతృత్వం, మతమౌఢ్యం, దోపిడీ పోవాలనే ఆకాంక్ష కన్పిస్తుంది. ఏ విలువలు అవసరమో అవి విద్యావ్యవస్థలో బోధించబడ్డాయి. ఆధునిక ప్రజాస్వామ్య సమాజంగా దేశాన్ని మార్చడానికి తగిన విలువలుండాలనే అభిప్రాయం కన్పిస్తుంది. ఈ విలువలకు గండి కొట్టే వ్యతిరేక ప్రయత్నాలు, తప్పుడు వ్యాఖ్యానాలు, ఆధునిక గర్భంలోనే సంప్రదాయాన్ని కాపాడే ప్రయత్నాలు, ప్రజాస్వామ్య గర్భంలోనే నియంతృత్వాన్ని కాపాడే ప్రయత్నాలు విద్యావ్యవస్థ ద్వారా అందించాలనేది కన్పిస్తుంది. ప్రపంచాన్ని ఏలగల అగ్రరాజ్యంగా రూపొందడానికి, శక్తివంతమైన హైందవ జాతిని తయారు చేయడానికి కావలసిన పిల్లలను రూపొందించడానికి, అవసరమయ్యే ప్రాపంచిక దృక్పథాన్ని, భావజాలాన్ని, వ్యక్తిత్వాలు రూపొందించబడాలి. దీనికి బ్రిటిష్ మానస పుత్రికగా

విద్యార్థులకు అందించే ఏ రకమైన విద్య ప్రజాస్వామికమవుతుంది. కొన్ని ప్రత్యేక పాఠశాలల్లో చదివిస్తేనే ప్రజాస్వామికమా? విద్య ఒక ప్రాపంచిక దృక్పథాన్ని కల్గిస్తుంది. మనకిష్టం ఉన్నా లేకున్నా విద్యను జ్ఞానంగా మాత్రమే అందించాం. ఈ జ్ఞానాన్ని కొన్ని అభిప్రాయాలతో అందిస్తున్నాం. మంచి, చెడూ- ఎక్కువా, తక్కువా- ఆదర్శవంతం, అభ్యంతరకరం- నాగరికం, అనాగరికం అని అందిస్తున్నాం. చదువును ఒక ప్రాపంచిక దృక్పథంతో చెప్తున్నాం. లెక్కలు బాగా వస్తేనే విద్యార్థికి తెలివితేటలున్నట్టు చెప్పడం ఒక రకమైన భావజాలం. ఇది సత్యంకాదు. జ్ఞానాన్ని విలువలతో కలిపి అందిస్తాం. పాఠ్యపుస్తకాల్లో ప్రపంచంలోని జ్ఞానమంతా ఉండదు. పాఠ్యపుస్తకాల ఎంపిక వెనుక ఒక భావజాలం ఉంటుంది. ఒక ప్రాపంచిక దృక్పథం ఉంది. తెలుగులో నన్నయ రచనలు ఉండడానికి ఒక భావజాలం ఉంది. జానపద సాహిత్యం ఎంపిక చేయకపోవడానికో భావజాలం ఉంది. రాజులు ఎలా పరిపాలించారు? ఎలా సంపాదించారు? ఎలా రాజ్యాన్ని పోగొట్టుకొన్నారు? అనేది చెప్పాలనుకున్నారు. కనుక చరిత్రలో అశోకుని గురించిన పాఠాలున్నాయి. ప్రజలు తమ జీవన ఆధారాన్ని ఎట్లా తయారు చేసుకున్నారు? తమలోని సామర్థ్యం ఎట్లా అభివృద్ధి చేసుకున్నారు? ఎట్లా ధ్వంసం చేసుకున్నారో అనేదే చరిత్ర అనుకుంటే, దాన్ని విద్యార్థులకు తెలియజేయాలనుకుంటే పాఠ్యాంశాలు ఇంకో రకంగా ఉంటాయి. కనుక పాఠ్యాంశాలు ఎంపికలో, పిల్లలకు అందించేటపుడు భావజాలం ఉంటుంది.

విద్యారంగానికి సంబంధించిన భావజాలంపై ఒక సంఘర్షణ ఉంది. ఇటీవల చరిత్రను పునర్ వ్యాఖ్యానించి పిల్లలకు అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న చరిత్ర పాఠ్యాంశాల ఎంపికలో ఒక భావజాలం ఉంది. ఇంతకంటె భిన్నమైన భావజాలాన్ని ప్రవేశపెట్టే ప్రయత్నం జరుగుతోంది. విద్యారంగంలో అగ్రవర్ణాల భావజాలం ఉంది. తాము కోరుకున్న భారతదేశాన్ని తయారు చేయడానికి తగిన పిల్లలను విద్యావ్యవస్థ ద్వారా తయారు చేయడానికి సంఘపరివార్ చాల స్పష్టంగా ప్రయత్నిస్తుంది. అందుకు కేంద్రప్రభుత్వం ముఖ్యమైన హోమ్, మానవ వనరుల శాఖలను కరడుకట్టిన ఆర్.ఎస్.ఎస్ వాళ్ళకు ఇచ్చారు.

సమాజాన్ని ప్రజాస్వామికంగా మార్చాలి. దానివల్ల రాబోవు తరం బాగుంటుంది. మనం బాగుపడాలన్నా, మన పిల్లలు బాగుండాలన్నా, ఒక ప్రజాస్వామ్య సంస్కృతి కావాలి. ఈ క్రమంలో విద్యను, సమాజాన్ని ప్రజాస్వామీకరించడం అవసరం. ఉపాధ్యాయులుగా విద్యను ప్రజాస్వామీకరించవచ్చు. కొంచెం ముందు వెళ్తె సమాజాన్ని కూడా ప్రజాస్వామీకరించే ప్రయత్నం చేయవచ్చు. కాని ఈ దశలో భారతదేశంలో గత ఫాసిస్టు ధోరణిని తట్టుకోవాలంటే, విద్యారంగంలో కూడా భిన్నరూపాపల్లో ఉన్న ఈ ధోరణిని కూడా తట్టుకోవాలంటే ఇపుడు మనం చెప్పే విద్యను ఇంకా ప్రజాస్వామీకరించడానికి, పిల్లవాడు నిర్భయంగా ప్రశ్నలడిగే వాతావరణాన్ని కల్పిస్తూ, సమాజంలోని మానవ సంబంధాల మార్పుకొరకు ప్రయత్నించడంలోనే జీవితానికి ఒక అర్థం ఉంటుంది. ప్రజాస్వామ్యమంటే సమాజం సంపూర్ణంగా, సమగ్రంగా మారడమే. ప్రజాస్వామ్యమనేది ఒక Form of Government కాదని, అది ఒక జీవన విధానమని, విద్యారంగాన్ని ఆ ప్రజాస్వామ్య లక్ష్యం కొరకు ఎలా ఉపయోగించాలి అనే అంశాన్ని ఇంకా మనం లోతుగా చర్చించే అవసరం ఉంది.

***(డిసెంబర్ 16, 17 తేదీలలో హన్మకొండలో జరిగిన ప్రాంతీయ విద్యా మహాసభలో చేసిన ప్రసంగ పాఠం)***

# విద్య-స్త్రీలు-సాధికారత

డా॥ కాత్యాయని విద్మహే

స్వాతంత్ర్యం వచ్చి మన పరిపాలన మనం జరుపుకొంటున్న మనం మన మీద అధికారం నిల్పుకోడం, మన జీవితాలను నిర్ణయించుకోవడం కోసం మనం ఏ రకమైన విధానాలు ఏర్పరచుకొన్నాం? స్త్రీ విద్యకై ఎన్నో కమిషన్లు వేశారు. ఈ కమిషన్లు ఎన్నో రిపోర్టులు సమర్పించాయి. వైఫల్యాల గురించి మాట్లాడాయి. 1947, 1950, 1960 ప్రాంతాలలో స్త్రీలలో విద్యావంతులు లేరని అక్షరాస్యత లేదని అనుకొన్నాం ఇప్పుడు కూడా అట్లానే అనుకొంటున్నాం. అంటే అప్పటికీ ఇప్పటికీ స్త్రీల విద్యలో అక్షరాస్యతలో మార్పురాలేదు. స్త్రీల విద్యకు సంబంధించిన కార్యక్రమం నిలకడగా అమలు జరిగియుంటే, మన ప్రభుత్వాలు చిత్తశుద్ధి ప్రదర్శించి ఉంటే ఈ రోజు మహిళా అక్షరాస్యత సమస్యగా చర్చించుకోవాల్సిన అవసరం ఉండేదికాదు. సమస్య తీవ్రంగా కన్పించినపుడు చిన్న చిన్న ప్యాకేజిలతో కంటితుడుపు కార్యక్రమాలు ముందుకొస్తున్నాయి. వాటిలో 'అక్షర సంక్రాంతి' లాంటివి ఉంటాయి. మనమందరం ఆ కార్యక్రమంలో పాల్గొన్న సంపూర్ణ అక్షరాస్యత సాధ్యంకాదని మనకు తెలుసు. ఈ విషయం ప్రభుత్వానికీ తెలుసు. ఇది కాకుంటే 'అక్షర ఉగాది' పెడతారు. పండుగల పేరున ఎన్నో కార్యక్రమాలు ప్రారంభిస్తారు. మనల్ని ఆలోచింపజేయకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాలన్నీను.

అక్షరాస్యత వలన సాధికారత సాధ్యమవుతుందని చర్చకోసం ఒప్పుకున్నా స్త్రీలకు విద్యావకాశాలు ఎంతమేరకు ఉన్నాయి? స్త్రీలు అక్షరాస్యులైతే దేశం బాగుపడుతుంది. దేశ ప్రతిష్ట ఇనుమడిస్తుందని సభల్లో చెబుతున్నారు. నిజానికి మనకు చదువుకునే అవకాశాలు ఎంతమేరకు ఉన్నాయి? ఆడపిల్లల

---

ప్రస్తుత విద్యావ్యవస్థను చెప్పు, చరిత్ర, సైన్సుపట్ల రకరకాల రూపాలలో వ్యాఖ్యానాలు చేస్తున్నారు. చరిత్రకారుల్లో ఉన్న విభేదాలను ప్రక్కనపెట్టి చరిత్రలో వాస్తవంగా జరిగాయని చెప్పున్న విషయాలను కూడా కాదంటూ పాశ్చాత్యులు, బ్రిటిష్‌వాళ్ళు, అమెరికా వాళ్ళు చెప్పినవని కొట్టి పారేస్తున్నారు. ఏమైనా అంటే విశ్వాసం ముఖ్యం. వివేచన కాదని దబాయించడం జరుగుతోంది.

విద్యాబోధన చేసేటపుడు పరీక్ష పాసయ్యే జ్ఞానాన్ని మాత్రమే కల్పించడంలేదు, వాళ్ళ వ్యక్తిత్వాలను రూపొందిస్తున్నాం, వాళ్ళ ఆలోచనలు తయారు చేస్తున్నాం, మనుషులుగా రూపం ఇస్తున్నామనే అవగాహన అవసరం. విచారకరమేమంటే అధ్యాపక సంఘాలు, ఉద్యమాలు చదువు యొక్క ఇన్ఫ్రాస్ట్రక్చర్ కిచ్చిన ప్రాముఖ్యత చదువు యొక్క కంటెంట్‌కు ఇవ్వలేదు. విద్యను ప్రాథమిక హక్కుగా కుదించి వేయకుండా విద్య స్వేచ్ఛగా, చౌకగా అందుబాటులో ఉండి సమాన అవకాశాలు కల్పించాలి.

విద్య నైపుణ్యాలను మాత్రమే అభివృద్ధి చేయదు, వ్యక్తిత్వాన్ని నిర్మిస్తుందని సంఘ్‌పరివార్ వాళ్ళు అంటున్నారు. వారి దృష్టిలో ప్రస్తుత విద్య బానిస వ్యక్తిత్వాన్ని తయారు చేస్తోందని-(అంటే ప్రజాస్వామ్యం, సామాజిక సంక్షేమం, లౌకికవాదం, సామాజిక న్యాయం, పాశ్చాత్య భావాలని) బ్రాహ్మణీయ ఆధిక్యతను వ్యతిరేకించినవారు ఆనాడు, ఈనాడూ ఉన్నారు. బుద్ధుని కాలం నుంచి సామాజిక న్యాయం, లౌకికత, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడినవారే. మనం చాల స్పష్టంగా విద్య ద్వారా వ్యక్తిత్వాలను తయారు చేస్తున్నామని, భవిష్యత్ తరాలను రూపొందిస్తున్నామని గుర్తించాలి. ఈ దృష్టితో పాఠ్యపుస్తకాల సిలబస్‌ను చూడలేదు. శాస్త్రీయం, అశాస్త్రీయం అనే వివేచన కంటె మానవీయత, ప్రజాస్వామ్య విలువలు ఏ మేరకు విద్య ద్వారా ఇవ్వగల్గుతున్నామని ఆలోచించాలి. జాతీయోద్యమ కాలంలో ప్రజాస్వామ్యం, కులనిర్మూలన, శ్రమదోపిడీ విముక్తి, సమతా సమాజం, సామాజిక సంక్షేమం కల్గిన ఆలోచన ముందుకొచ్చింది. రకరకాల పీడిత పోరాటాల్లో ఇది వ్యక్తమైంది. ప్రజాస్వామ్యానికి, మానవీయతకు అనుకూలమైన వ్యక్తిత్వాలను విద్య తయారు చేస్తుందా? ఎటువంటి ప్రాపంచిక దృక్పథం కల వ్యక్తులను విద్య తయారు చేస్తోంది? పాఠ్యపుస్తకాలలోని అంశాలు అందుకు తోడ్పడుతున్నాయా? లేకపోతే ఏ రకమైన మార్పులు సిలబస్‌లోను, విద్యావ్యవస్థలోను కోరాలి? అనే పట్టింపు తక్కువగా వుంది. దీన్ని సీరియస్‌గా తీసికోవాలి. ఆధునికతకు విరుద్ధమైన అంశాలు, సవరించే, సంస్కరించే మార్గాలు వెతకాలి. దానికి పోరాట రూపాలు వెతకాలి, సరియైన డిమాండ్లు ప్రభుత్వం ముందుపెట్టాలి. పాఠ్యపుస్తకాలు, సిలబస్‌లు రాసే పని ఏపిటియఫ్‌లాంటి వాళ్ళకు రావాలంటే ఏం చేయాలి? ఆ రకమైన పిల్లల్ని తయారు చేయడానికి 50 ఏళ్ళ క్రితమే ఈ రకంగా ఆలోచిస్తే, ప్రాముఖ్యతనిస్తే పరిస్థితి వేరుగా ఉండేది. సంక్షోభం వచ్చినపుడే సత్యాలు గుర్తిస్తాం. ఈనాటి విద్యారంగం కనీసం ఆధునిక సమాజం తయారు చేయాలనేది ఆదర్శం. శక్తివంతమైన అగ్రరాజ్యంగా భారతదేశం రూపొందడానికి హిందువులు కానివాళ్ళు ఏ దేవున్ని పూజించినా రామున్ని, కృష్ణుడిని పూజించి, హిందూ పండుగలు ఆచరిస్తే ఈ దేశంలో ఉండవచ్చు. అట్లా హైందవజాతిలో భాగం కావాలి. సరైన రాజ్యాంగాన్ని రాసుకొని ఉంటే భారతదేశం అగ్రరాజ్యంగా తయారయ్యేదని ఆర్‌ఎస్‌ఎస్ సర్ సంగ్‌చాలక్ సుదర్శన్ అంటున్నారు.

నిజంగా ప్రపంచాన్ని శాసించే 'దాదా'గా ఉండాలనే కోరిక భారతీయులకుందా? అది ఆర్‌ఎస్‌ఎస్ వారి కోరిక. వాళ్ళకు రాజ్యాంగంపట్ల వ్యతిరేకత బాగా ఉంది. రాజ్యాంగంలో లోపాలున్నాయని వారు అంటు న్నారు. పౌరహక్కుల ఉద్యమకారులూ చాలా లోపాలు చూపిస్తున్నారు. ఏ లోపాలున్నా ఒక గమ్యాన్ని, లక్ష్యాన్ని రాజ్యాంగం దేశం ముందు పెట్టింది. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా న్యాయబద్ధమైన పునాది నిర్మాణానికి కావలసిన సమాజ నిర్మాణం కోసం లక్ష్యాన్ని నిర్దేశించింది. అగ్రరాజ్యంగా రూపొందాలనే లక్ష్యం రాజ్యాంగంలో లేదు. ఆ గమ్యానికి, లక్ష్యానికి కావల్సిన హక్కులు, సంపూర్ణ ప్రజాస్వామ్యాన్ని ప్రజలకు ఇవ్వలేదు. పరిమితులను ప్రభుత్వాల కివ్వలేదనేది మనకు రాజ్యాంగంపై ఉన్న విమర్శ. ఆ గమ్యం, ఆ లక్ష్యం పట్లనే సంఘ్‌పరివార్ విమర్శ. అగ్రరాజ్యం అయ్యేందుకు రాజ్యాంగంలో రాసుకొని ఉంటే ఈ రోజు అగ్రరాజ్యంగా తయారయ్యేవాళ్ళమని, అగ్రరాజ్యంగా తయారయ్యే విద్యావ్యవస్థ తయారు చేసుంటే పిల్లలందరు అగ్రరాజ్యానికి తగిన పిల్లలయ్యే వారు. మనకు కావాల్సింది అదికాదు. గోల్వాల్కర్ అభిప్రాయం ప్రకారం జాతి బలంగా ఉండాలంటే జాతిలోపల హక్కులు అడగొద్దు-అడిగితే జాతిని బలహీనపరుస్తున్నామని, జాతి లోపల సమానత్వాన్ని అడుగుతున్నామంటే జాతి అఖండ స్వరూపాన్ని చీలుస్తున్నామని, జాతి అఖండ రూపంలో ఉండాలి. అందుకు తగిన విద్యావ్యవస్థ, రాజ్యాంగం కావాలి. ప్రతి పిల్లవాడు బలప్రయోగం చేసి ప్రపంచాన్ని సాధించే హైందవజాతి తయారు కావాలనే కోరుకోవాలి. హిందువులు కానివారు తమను తాము హైందవులుగానే భావించుకోవాలి. దేవుడొక్కడే అని భావించేవారు తమ నమ్మకాన్ని వదులుకొని 30 కోట్ల దేవతలకు అదనంగా తమ దేవతను ఒక దేవతగా కోరుకోవాలి. దేశంలో సమానత్వం, హక్కులు, సామాజిక న్యాయం మాట్లాడకూడదు. అదే వారి ఎజండా. మనం సామాజిక న్యాయాన్ని ఆదర్శంగా తీసికోవాలి. అవకాశవాదంతో రాజకీయంగా, సామాజికంగా రాజీపడకూడదు. మెతకవైఖరి అనుసరిస్తే వారి బలాన్ని ఎదుర్కొలేం. పాఠ్యపుస్తకాలు నేర్పే విలువలు ఏ ఆదర్శాలు నిలబెడతాయో, ఏ భవిష్యత్ సమాజాన్ని వారితో తయారు చేస్తాయో దానితో భావజాలం ముడిపడి ఉంది. ఇప్పటిదాకా జాతీయోద్యమం కాలం దాకా, సాంప్రదాయంగా, అప్రజాస్వామిక భావాలతో రాజీపడి ఉంది. దానిపై పోరాటం చేస్తూ ఈ విద్యా వ్యవస్థలోని కొద్దిపాటి ఆధునికత, ప్రజాస్వామ్యం అనే భావాలను పూర్తిగా క్షీణింపజేసే ప్రయత్నాలు మొదలయ్యాయి. రాబోయే కాలంలో తీవ్రరూపాన్ని తీసికోబోతాయి. దాన్ని వ్యతిరేకించడానికి అధ్యాపక ఉద్యమం బలంగా, గట్టిగా నిలబడాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

**(డిసెంబరు 16, 17 తేదీలలో హన్మకొండలో జరిగిన ప్రాంతీయ విద్యా మహాసభలలో చేసిన ప్రసంగ పాఠం)**